## గాంధీ భవన్లో ఘనంగా
# బతుకమ్మ సంబరాలు

- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న
-రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు
- రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

# గ్రామాల అభివృద్దే ...
# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే





చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చెవిల మండలం దేవరంపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్డు ఐదు లక్షల నిధులతో వీధి దీపాలు, ఇంద్రారెడ్డి నగర్ లో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు, కిష్టాపూర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు ఐదు లక్షల నిధులతో వీధిదీపాలు, ఆలూరు గ్రామంలో 50 లక్షలు నిధులతో సీసీ రోడ్లు 10 లక్షల నిధులతో విధి దీపాలు, తలారం గ్రామంలో 20 లక్షలు నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో వీధి దీపాలు, తంగడపల్లి గ్రామంలో ఐదు లక్షల నిధులతో వీధిదీపాలు, మడికట్టు గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు ఐదు లక్షలతో వీధి దీపాలు, కౌకుంట్ల గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, ఐదు లక్షల నిధులతో వీధి దీపాలు, అంతారం గ్రామంలో నలభై లక్షల నిధులతో సిసి రోడ్లు 10 లక్షలతో వీధి దీపాలు నేలట గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు ఐదు లక్షల

వివరాలు 9లో..

## రైల్వే ప్రయాణికుల రక్షణే ఆర్ పి ఎఫ్ ప్రధాన లక్ష్యం



సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) 2025లో1కోటి 8లక్షల విలువైన 703మంది ప్రయాణీకుల వివిధ రకాల వస్తువులను రికవరీ చేయడంలో ఆపరేషన్ అమానత్ సాధించిన

7లో..

## విత్తనాల పంపిణీలో రైతులకు కుచ్చు టోపీ పెట్టిన వ్యవసాయ శాఖ అధికారులు

కోడంగల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారుల తీరు పట్ల ప్రజలు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేటట్లు అభివృద్ధి చేస్తుండడం ఒకపక్క అయితే ప్రజలను రైతులను కుచ్చు టోపీ పెడుతున్న కొందరు ప్రభుత్వ అధికారులు. ఒకపక్క అన్నట్టుగా ఉన్నది . విషయం ఏమిటంటే కోడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల దౌల్తాబాద్




వివరాలు7లో..

## నాద బ్రహ్మోత్సవంలో శ్రీనివాస్ శిష్య బృందం నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** అన్నమాచార్య భావనా వాహిని అన్నమయ్యపురంలో పద్మశ్రీ డా.శోభారాజు ఆధ్వర్యంలో జరుగుతున్న నాదబ్రహ్మోత్సవ్- 2025 భాగంగా మూడవ రోజున సాయంత్రం భరత వేద ఆర్ట్ అసోసియేషన్ సంస్థకు చెందిన డా. శ్రీనివాస్ వరప్రసాద్ పాటి వారి శిష్య బృందం సూరజ్,మహిక, గాయత్రి, సంతోషి, కీర్తన, ఋత్విక, సత్య శ్రీ, లహరి, రుద్రాక్షి, పాటి వివర్ధన్ కృష్ణ" సంయుక్తంగా "ఓం నమో నారాయణ, పెద్ద హనుమంతుడు, అదివో అల్లదివో, శ్రీ వారి వాహనాలు" అనే బహుళ ప్రాచుర్యం పొందిన సంకీర్తనలకు చక్కని అభినయం జోడించి సభక్తి పూర్వకంగా స్వామి వారికి అందించారు. ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ శ్రీ స్వామి సాక్షిరూపానంద ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ...శోభారాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మోత్సవ్ ద్వారా నేటి సమాజానికి భక్తి బీజాలు నాటి వాటి ద్వారా భావ కాలుష్య నివారణ చేస్తున్నందుకు కళాకారులను ఆశీర్వదించి, రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని జరపాలని,వాటి ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.చివరిగా శ్రీ స్వరసిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** హిందువుల సనాతన ధర్మాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడంలో స్వర్గీయ దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలు మరువలేనివని ఓల్డ్ బోయినపల్లి119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి అన్నారు.ఓల్డ్ బోయినపల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయ ఆవరణలో దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉత్తర్ ప్రదేశ్ లోని మధుర జిల్లాలో బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన ఆయన సనాతన ధర్మాన్ని వ్యాప్తి చేశారని అన్నారు.జనసంఘ్ వ్యవస్థాపకులలో ఒకరిగా హిందుత్వాన్ని సనాతన ధర్మాన్ని దేశవ్యాప్తంగా ప్రచారం చేయడం ద్వారా హిందూ సమాజానికి ఎనలేని సేవ చేశారని ఆయన సేవలు కొనియాడారు.ప్రతి హిందువు ఆయన మార్గదర్శకాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వరంగల్ నర్సింగ్,అశోక్,రమేష్,శేఖర్,హర్జీత్ సింగ్,సందీప్ సింగ్ కుమార్,వెంకటేష్,సాయి ముదిరాజ్,సాయి చరణ్,భీమ్ రావు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవాలి



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**ప్రతి ఒక్కరు ఏదో ఒక శుభ సందర్భంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో 6వ వార్డులోని రామన్న కుంట చెరువు వద్ద గురువారం స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు అధికారులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు.దేవీ నవరాత్రులు పురస్కరించుకొని మల్కాజ్ గిరి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఎందుకు వచ్చిన లక్ష్మాపూర్ ఎంపిటిసి నాగరాజు, మూడు చింతలపల్లి సర్పంచ్ జాము రవి లతో మొక్కలు నాటించారు.పట్టణాలకు పట్టుకొమ్మలు లాంటి పల్లెల్లోను మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తు ఉండాలని వారికి సూచించారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వలన కాలుష్య రహిత పర్యావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి వీలవుతుంది అని తెలిపారు. ఎమ్మెల్యే వెంట 6వ వార్డు బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ నాయకులు యాదగిరి తదితరులు ఉన్నారు.

# రైల్వే ప్రయాణికుల రక్షణే ఆర్ పి ఎఫ్ ప్రధాన లక్ష్యం





**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** 2025లో1కోటి 8లక్షల విలువైన 703మంది ప్రయాణీకుల వివిధ రకాల వస్తువులను రికవరీ చేయడంలో ఆపరేషన్ అమానత్ సాధించిన విజయాన్ని సికింద్రాబాద్ డివిజన్ లో ఆర్పీఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆలకుంట నవీన్ మాట్లాడుతు ప్రయాణీకుల విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచడంలో,తిరిగి అప్పగించడంలో ఆర్ పి ఎఫ్ సిబ్బంది సత్వర ప్రతిస్పందన అభినందనీయమని అన్నారు.ప్రస్తుత సంవత్సరంలో ఆగస్టు 2025వరకు ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ డివిజన్ ఇప్పటికే1కోటి 8లక్షల విలువైన 703వస్తువులను స్వాధీనం చేసుకుందని,ఆపరేషన్ అమానత్ కింద ప్రతి సంవత్సరం కోట్ల విలువైన ప్రయాణీకుల మిగిలిపోయిన వస్తువులను సురక్షితంగా ఉంచడం,పునరుద్ధరించడంలో తమ సిబ్బంది సత్వరం పనిచేశారని పేర్కొన్నారు.రైల్వేలలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు వారి వ్యక్తిగత వస్తువులను భద్రపరచుకోవాలని,ఏదైనా సహాయం కోసం టోల్ ఫ్రీ రైల్వే హెల్ప్ లైన్ నంబర్139కు కాల్ చేయాలని ప్రయాణికులను కోరారు.రైలు ప్రయాణాల రద్దీలో ప్రయాణీకులు తరచుగా రైల్వే స్టేషన్లలో,రైళ్లలో తమ వస్తువులను మరచిపోతుంటారని,ఆపరేషన్ అమానత్ కింద ఆర్ పి ఎఫ్ సిబ్బంది అటువంటి వస్తువులను భద్రపరచడానికి,వాటిని నిజమైన యజమానులకు సురక్షితంగా తిరిగి ఇచ్చేలా సత్వర చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సేవా హి సంకల్ప్ అనే నినాదాన్ని పాటిస్తు భారతీయ రైల్వే ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ డివిజన్‌లో సజావుగా ప్రయాణించే ప్రయాణీకుల ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో ఆపరేషన్ అమానత్ ద్వారా ప్రయాణీకుల విలువైన వస్తువులను తిరిగి పొందడం,పునరుద్ధరించడం అనే లక్ష్యంతో ఆర్ పి ఎఫ్ సిబ్బంది తమ విధిని మించి అవసరమైన ప్రయాణీకులకు సహాయం చేశారని,రైల్వే ప్రయాణికులు పోగొట్టుకున్న,వదిలివేయబడిన లగేజీని,మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు,ఆభరణాలు,నగదు వంటి విలువైన వస్తువులను తిరిగి ప్రయాణీకులకు అందజేశారు.అమానత్ ఆపరేషన్ ద్వారా తమ సిబ్బంది ఎల్లప్పుడు ముందంజలో ఉంటారని,రైల్వే ఆస్తిని రక్షించడంలో మాత్రమే కాకుండా, ప్రయాణీకుల మిగిలిపోయిన లగేజీని భద్రపరచడం,సంబంధిత ప్రయాణీకుడికి అప్పగించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎఫ్ సిఐ బిఎస్ సరస్వత్,ఎస్ఐ లు ఎం వెంకట రెడ్డి,బి సుబ్బారావు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలి

### -రాష్ట్ర ప్రభుత్వానికి ఎఫ్.బీ.హెచ్ చైర్మన్ మణికొండ వేదకుమార్ విజ్ఞప్తి
### -ఎఫ్.బీ.హెచ్ ఆధ్వర్యంలో చారిత్రక చింత చెట్టు కింద స్మారక సమావేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మెట్రో పాలిటన్ పట్టణ ప్రణాళికలో పునరావృతమయ్యే సవాళ్లను పరిష్కరించడానికి హెచ్.ఎం.డి.ఎ ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఫోరం ఫర్ ఎ బెటర్ హైదరాబాద్(ఎఫ్.బీ.హెచ్) చైర్మన్ వేదకుమార్ మణికొండ కోరారు. నగరానికి సమగ్ర డ్రైనేజీ మాస్టర్ ప్లాన్ యొక్క అత్యవసర అవసరాన్ని నొక్కి చెప్పారు. గురువారం మేరకు సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్(సీడీఎస్), అనేక పౌర సమాజ సంస్థల సహకారంతో ఎఫ్.బీ.హెచ్, అఫ్జల్‌గంజ్‌లోని ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లోని చారిత్రాత్మక చింతపండు చెట్టు కింద వార్షిక స్మారక, సంఘీభావ సమావేశాన్ని ఎఫ్.బీ.హెచ్ చైర్మన్ వేదకుమార్ మణికొండ ఈ సమావేశానికి అధ్యక్షతన నిర్వహించారు. పండిట్ పరాశర్ మూసి వరదలకు అంకితమైన ఆత్మీయ లావణిని అందించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎఫ్.బీ.హెచ్ వైస్ చైర్మన్ ఎం.హెచ్.రావు సభకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ 1908 సెప్టెంబర్‌లో వినాశకరమైన ముసి నది వరదల సమయంలో దాదాపు 150 మంది ప్రాణాలను కాపాడిన ఈ చెట్టు, మానవాళికి దాని శాశ్వత సేవకు జ్ఞాపకంగా నిలిచిందని అన్నారు. 2008లో ప్రారంభమైన స్మారక సమావేశాన్ని, అప్పటి నుండి దాని నిరంతర ఆచారాన్ని గుర్తు చేసుకున్నారు. రెండు దశాబ్దాలకు పైగా మూసీ నదిని అధ్యయనం చేయడంలో ఎఫ్.బీ.హెచ్ చేసిన ప్రయత్నాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ విభాగాలకు సిఫార్సులను సమర్పించారు. ప్రముఖ కవి సంగమిత్ర, చిత్ర నిర్మాత అఫ్సాన్, గేయ రచయిత అంబటి వెంకన్న, వర్గీస్, మానవ హక్కుల కార్యకర్త జీవన్ కుమార్, చీఫ్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా.జయకృష్ణ, భూగర్భ జల నిపుణుడు సుభాష్ రెడ్డి, అనిల్(ఓఐఎస్ సీఏ), ప్రొ.అన్వర్ ఖాన్, ఓయూ ప్రొఫెసర్ జయశ్రీ, ఎఫ్.బీ.హెచ్ సెక్రటరీ జనరల్ శోభా సింగ్, సమన్వయకర్త కట్టా ప్రభాకర్ లు తమ ప్రసంగంలో ఎఫ్.బీ.హెచ్ కృషిని కొనియాడుతూ వెదుకుమార్ ను ప్రశంసించారు. ఈఎస్ఐసి డైరెక్టర్ డా.జి.రామేశ్వర్ రావు, బి.నారాయణ, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్, హెరిటేజ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలంగాణ నర్సారెడ్డి(ట్రస్మా), ఆకుల రవీందర్, శంకర్(జై భీమ్), రాంరాజ్, ఇలియాస్, శ్రీహరి సయ్యద్ ఖలీద్, శ్రీలత, సయ్యద్ ఖైజర్ భాషాతో పాటు ఛత్రి, ఎంఎస్ఐ, ఏపీఎస్ఏ నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# కంటోన్మెంట్ వాణి వినతుల సమస్యలు పరిశీలించిన అధికారులు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**ఈనెల10న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్లో నిర్వహించిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమంలో స్థానిక ప్రజలు అనేక సంవత్సరాలుగా తాము ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేశారు.ఈవినతి పత్రాలు పరిశీలించిన బోయినపల్లి డిఈ వేణుగోపాల్,ఎఈ మోనిక పలువురు అధికారులు గురువారం పలు కాలనీలలో పర్యటించారు.బాపూజీనగర్,ధనలక్ష్మి కాలనీ,న్యూ సిటి కాలనీ,పవన్ విహార్ కాలనీ ప్రాంతాల్లోని విద్యుత్ సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా వదులుగా ఉన్న విద్యుత్ లైన్ల స్థానంలో కేబుల్ వైర్లు వేయనున్నట్లు డిఈ తెలిపారు.అదేవిధంగా అవసరం ఉన్న చోట నూతనంగా ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.బస్తీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి స్పందించి పర్యటించిన అధికారులకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ విద్యుత్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# దుర్గా నవరాత్రులు వైభవోపేతంగా నిర్వహించుకోవాలి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలందరిపై దేవి దుర్గామాత ఆశీస్సులతో పాటు ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధించి సకల విజయాలు కలిగేలా ఆ దుర్గామాతకు పూజలు చేసినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు.దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని టీంకు గౌడ్ అద్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం అలంకరణ మండపంలో దుర్గామాతను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా గురువారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే దుర్గామాత ఆలయ మండపాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా మండప నిర్వాహకులు ఎమ్మెల్యే శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు.గత16 సంవత్సరాలుగా నియమ నిష్ఠలతో దేవి నవరాత్రులను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు నవరాత్రుల సమయంలో సుమారు 2వేల మంది మహిళలతో పెద్దఎత్తున కుంకుమ పూజ కార్యక్రమ నిర్వహిస్తుండడం టింకూగౌడ్ భక్తి భావాలకు నిదర్శనం అని అన్నారు.అంతే కాకుండా సుమారు 12అడుగుల భారీ దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేయడమే కాకుండా అమ్మవారికి రోజుకు ఒక నూతన



వస్త్ర అలంకరణ,తీరొక్క ప్రసాదాలు తొమ్మిది రోజులు భక్తులకు అందజేయడం అభినందనీయమని అన్నారు.అంతేకాకుండా ఈ సంవత్సరం దుర్గామాతను తిరుపతి దేవస్థాన మందిరం వలే నిర్మించిన మండప నిర్మాణంలో ఏర్పాటు చేయడం ఆయనకు దుర్గామాత దేవి పట్ల ఉన్న భక్తి భావజాలాన్ని పెంపొందించుతుందని అన్నారు.ఎమ్మెల్యే వెంట నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు ఉన్నారు.

# 6నెలల్లో ఆహ్లాదంగాకరంగా రామన్నకుంట చెరువు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**6కోట్ల బోర్డు,హెచ్ ఎం డి ఎ నిధులతో ఆరు నెలల్లో 6వ వార్డులోని రామన్నకుంట చెరువు పరిసరాలు అభివృద్ధి చేసి స్థానిక ప్రజల సౌకర్యార్ధం ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడానికి కృషి చేస్తామని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ పేర్కొన్నారు.కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో 6వ వార్డులోని చెరువు పరిసరాలలో గురువారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో సిఈఓ,బోర్డు సివిలీయన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద,అధికారులు,సిబ్బంది పరిసరాలను శుభ్రపరిచి స్వచ్ఛ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతు చెరువును అన్నివిధాలా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాద వాతావరణం నెలకొల్ప డానికి కృషి చేస్తామన్నారు.చెరువు పరిసరాలలో ఉన్న ఆక్రమణలను తొలగించి ఎన్నో సంవత్సరాలుగా ఆదరణకు నోచుకోని చెరువును కాపాడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం బోర్డు సభ్యురాలు మాట్లాడుతు రామన్న కుంట చెరువు వద్ద ప్రజల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్,యోగా షెడ్డు,టాయిలెట్స్,మంచినీటి సదుపాయం,కూర్చోడానికి బెంచీలు,మినీ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆర్మీ వద్ద నుండి ఎన్ఓసి రాగానే 6కోట్లతో చెరువు వద్ద అన్నివిధాల అభివృద్ధి పనులు చేపడతామన్నారు.చెరువు సమీపంలో కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకొని చెరువును కాపాడుతామని అన్నారు.అదేసమయంలో మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా అక్కడికి చేరుకొని స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొని చెరువు అభివృద్ధికి కృషి చేస్తున్న బోర్డు సభ్యురాలు,సిఈఓ లను ప్రత్యేకంగా అభినందించారు.వారితోపాటు ఆయన కూడా చెరువు సమీపంలో మొక్కలు నాటారు.చెరువు అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందం కలిగించిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ ఆశిష్,కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్,బోర్డు 6వ వార్డు మాజీ సభ్యులు పాండు యాదవ్,హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బానుక మల్లికార్జున్,నాయకులు ప్రతీక్ జైన్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆరోగ్య క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 8వ జాతీయ పోషణ మాసం సందర్భంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి,ప్రసూతి ప్రయోజనాలను అందించడం కోసం పికెట్ లోని కంటోన్మెంట్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపును కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ప్రసూతి మహిళలకు ఎటువంటి ప్రయోజనాలు అందిస్తున్నారో తెలుసుకుని,ప్రభుత్వం ద్వారా అందించే సేవలను తప్పకుండా పొందాలని మహిళకు సూచించారు.అనంతరం రసూల్ పుర డబుల్ బెడ్ రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమ సభా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈనెల 27న రసూల్ పుర నారాయణ జోపిడిలో 288,సిల్వర్ కాంపౌండ్ లో 40,మొత్తం 328 నూతన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సందర్భంగా గురువారం ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించారు.ఎమ్మెల్యే వెంట జిహెచ్ఎంసి హౌసింగ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణా రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్,డిఈ సంధ్య,ఏఈ మహేష్,పోలీస్,ట్రాఫిక్ అధికారులు ఉన్నారు.వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సభా ప్రాంగణం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని,శాంతి భద్రతల పరిరక్షణ కూడా జాగ్రత్తగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు నరేష్,నయీమ్,మల్లేష్,గౌస్,గఫార్, సత్యనారాయణ,సురేఖ తదితరులు ఉన్నారు.





## సీసీ రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 120 గజాల కాలనీ దుల్లపల్లిలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.12,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , పాక్స్ చైర్మన్ గారిశే రాజు , పాక్స్ డైరెక్టర్ డప్పు నరేంద్ర ,ప్రసాద్, నాగరాజ్ యాదవ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

# గాంధీ భవన్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 25,(ప్రజా జ్యోతి)** హైదరాబాద్ గాంధీ భవన్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా గాంధీభవంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి పాల్గొన్నారు. గాంధీ భవన్ లో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళా నాయకురాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఉత్సవాల పాల్గొని ఆటపాటలతో ఆడి పాడి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గాంధీ భవన్లో రాష్ట్ర అధ్యక్షురాలు సునీత రావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి,టిడిఐఐసి కార్పొరేషన్ నుండి నిర్మల రెడ్డి, ఖైరతాబాద్ పోటీచేసిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రెడ్డి, ఆర్య వైశ్య చైర్మన్ కల్వ సుజాత, సమక్షంలో బతుకమ్మ పండుగను ఆనందంగా నిర్వహించుకున్నారు.

# శ్రీ మణిద్వీప మహాశక్తి పీఠంలో కాత్యాయని దేవిగా అమ్మవారి దర్శనము

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** గాయత్రి నగర్ మీర్పేట్ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ దుర్గా మాత ఆలయములలో నవరాత్రులలో మూడవ రోజైన నేడు ఉదయమే అమ్మవార్లకు అభిషేకము అనంతరము ప్రత్యేక అలంకరణలో భక్తులకు శ్రీ కాత్యాయిని దేవిగా అలంకారములో దర్శనమిచ్చారు .వేద పండితుల ద్వారా పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవార్ల దర్శనము చేసుకోవాలి అన్నారు.రేపు ఐదవ రోజు మహాలక్ష్మి దేవిగా అలంకారముతొ దర్శనమివ్వనున్నారు అని అన్నారు



## నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో నూతన డ్రైనేజీ 8”ఇంచ్ లైన్ పనుల శంకుస్థాపనను బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొహమ్మద్ ఖాజా, దేవులపల్లి కృష్ణమూర్తి, రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సంద్ర సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సాగర్, సభ్యులు కె. యాదగిరి, పి. యాదగిరి, ఓదైయ్యా, స్వామి, ప్రసాద్, సంగయ్య, చంద్రయ్య, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీ నుండి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించినందుకు హర్షం వ్యక్తం ప్రజలు

### - ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**నరేంద్ర మోడీ జీఎస్టీ పన్నులను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించినందుకు కృతజ్ఞతాభావంతో కూకట్ పల్లీ డివిజన్ పరిధిలోని శాంతినగర్ తాంద్ర పాపారాయుడు సర్కిల్ లో వివిధ వ్యాపారస్తులు ప్రధాని మోడీ చిత్రపటానికి వ్యాపాలాభిషేకం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వ్యాపారస్తులకు కలిసి కార్యక్రమం లో పాల్గొని పాలాభిషేకం చేశారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ “భారత ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయం వ్యాపార వర్గాలకి, ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారులు మరియు సామాన్య ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని” అన్నారు. అలాగే, “ప్రధాని ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధి దిశగా దోహదపడుతున్నాయి. వ్యాపారులకు అనుకూల వాతావరణం సృష్టించడంలో మోడీ చూపుతున్న దూరదృష్టి అభినందనీయమైనది. ఈ నిర్ణయంతో వ్యాపారులు మరింత ఉత్సాహంతో ముందుకు సాగగలుగుతారు” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో లెనోవో ఏఐ పోర్ట్‌ఫోలియో ప్రదర్శన

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజం అయిన లెనోవో హైదరాబాద్‌లో తన ఫుల్ స్టాక్ ఎంటర్‌ప్రైజ్ ఏఐ పోర్ట్‌ఫోలియోను లెనోవో ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ లూథ్రా తోకలసి ప్రదర్శించినట్లు లెనోవో ఇండియా ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ మిదా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైటెక్ సిటీ లాంటి ఇన్నోవేషన్ కారిడార్లు భారతదేశ డిజిటల్ ఆర్థికవ్యవస్థకు కేంద్రాలు అని కొనియాడారు. దీని ద్వారా అందరికీ స్మార్టర్ ఏఐ అందించాలన్న లెనోవో తన నిబద్ధతను మరోసారి చాటుకుందన్నారు. తెలంగాణ టెక్నికల్ దూకుడుకు మద్దతు ఐటీ, బయోటెక్, ఏరోస్పేస్, ఫార్మాస్యూటికల్స్ లాంటి రంగాల్లో దేశంలోనే టెక్నాలజీ పవర్‌హౌస్‌గా హైదరాబాద్ తన స్థానాన్ని బలోపేతం చేసుకుంటున్న ఈ తరుణంలో లెనోవో వ్యూహాత్మకంగా, సమయానుగుణంగా తన ఉనికిని చాటుకుంటోందని అన్నారు.




# గ్లోబల్ గీన్ మెంటర్ అవార్డు-2025 అనుకున్న డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** 80వ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా 9వ ఎన్.వై.సీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్-2025ను యూఎస్ఏ న్యూయార్క్ నగరం నడిబొడ్డున జరిగిన కార్యక్రమంలో గ్లోబల్ గీన్ మెంటర్ అవార్డు-25ను ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, మోటీవేటర్, రచయిత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, తెలంగాణ రాష్ట్ర గ్రీన్ అంబాసిడర్, లోటస్ లాప్ పబ్లిక్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ డాక్టర్ లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రొఫెసర్ పాట్రిక్ పాల్ వాల్ష్(ఎస్.ఎన్.డీ.సీ) సత్య ఎస్.త్రిపాఠి, కొలంబియా విశ్వవిద్యాలయం రాధిక చేతుల మీదుగా అందుకున్నట్లు గ్రీన్ మెంటర్ వ్యవస్థాపకుడు వీరేందర్ రావత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ‘వాతావరణ-స్పృహతో కూడిన విద్యకు స్వరం సెట్ చేయడం’ అనే శీర్షికతో క్లైమేట్ వీక్ ఎన్.వై.సీ యొక్క అధికారిక కార్యక్రమం అయిన ఈ ప్రపంచ సమావేశం యూ.ఎన్.జీ.ఏతో సమాంతరంగా జరిగిందన్నారు. ఈ సమావేశం మంత్రులు, విశ్వవిద్యాలయ అధ్యక్షులు, యూఎన్ అధికారులు, యువ నాయకులు, వాతావరణ ఆవిష్కర్తలతో సహా 300 మందికి పైగా ఉన్నత స్థాయి పాల్గొనేవారిని ఒకచోట చేర్చిందన్నారు. రెండు రోజుల పాటు, 20 కంటే ఎక్కువ సెషన్‌లు, కార్యక్రమాలతో, కిండర్ గార్టెన్ నుండి విశ్వవిద్యాలయాల వరకు విద్య యొక్క అన్ని స్థాయిలలో స్థిరత్వం యొక్క ఏకీకరణను ఈ సమావేశం నొక్కి చెప్పిందన్నారు. తదుపరి తరం అభ్యాసకులు వాతావరణ స్పృహ మార్పు తయారీదారులుగా మారడానికి సాధికారత కల్పించిందన్నారు.

# ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఓటు చోరీకి గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ సూచించారు. ఏఐసిసి అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకున్న ఓట్ చోరీ కార్యక్రమానికి మద్దతుగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి లో విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల చేయకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం



కొనసాగుతోందన్నారు. విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, గోపిశెట్టి రఘు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీజేఆర్ నగర్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం

### - ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లో రూ. 2 కోట్ల అంచనావ వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ (ప్రహరీ గోడ) నిర్మాణాన్ని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ కాలనీలో నిర్మిస్తున్న మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులలో భాగంగా స్లాబు నిర్మాణం పూర్తయిందని అన్నారు. ఇప్పుడు నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను కూడా నాణ్యతప్రమానాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్ ను అన్ని హంగుల తో సకల సౌకర్యాల తో నిర్మిస్తామని కార్పొరేటర్ తెలియచేసారు. ఫంక్షన్ హాల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుంది అని అన్నారు.



ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, సిద్దయ్య, మహేష్, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# దీన్ దయాళ్ గారి సేవలు స్ఫూర్తిదాయకం -మాధవరం కాంతారావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** జన సంఘ్ మాజీ అధ్యక్షుడు భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సేవ పక్షం నాయకులు జిల్లా కో కన్వీనర్ భూమా శివరంజని, జి.హరి ప్రసాద్, సేవపక్షం అసెంబ్లీ కన్వీనర్ జి.ఆర్. రమేష్ఆధ్వర్యంలో, మాజీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముద్దాపురం కృష్ణ గౌడ్ అధ్యక్షతనలో గురువారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని ఫతే నగర్ డివిజన్ దీన్ దయాళ్ నగర్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథ కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరైయ్యి దీన్ దయాల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కాంతారావు మాట్లాడుతూ ఏకాత్మ మానవతావాదాన్ని ప్రవచించి, సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికే ప్రభుత్వ పథకాల్లో తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ వారి సేవలను ఈ సందర్భంగా కాంతారావు కొనియాడారు.



ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు, నాయకులు పద్మయ్య, కంచి మహేందర్, యాదగిరి, మల్లేష్, రామ్ మోహన్, వినోద్, రమేష్, వినోద్ కుమార్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రమదానం చేద్దాం నిత్యం స్వచ్ఛతను పాటిద్దాం

### డిఆర్డిఓ శ్రీలత, ఎంపీడీవో రాధా రాణి

### స్వచ్ఛత హి సేవలో హార్టికల్చర్ ప్లాంటేషన్, మానవహారం



**యాచారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** పరిశుభ్రతను ప్రోత్సహించడం, మెరుగైన పర్యావరణాన్ని మెరుగుపరచడం స్వచ్ఛత హి సేవ లక్ష్యం అని డిఆర్డిఓ శ్రీలత, ఎంపీడీవో రాధా రాణి అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా గడ్డమల్లయ్యగూడలో గురువారం ప్రజల భాగస్వామ్యంతో డిఆర్డిఓ, ఎంపీడీవో అంతా కలిసికట్టుగా పాల్గొని పారిశుధ్యం కొరకు శ్రమదాన కార్యక్రమం నిర్వహించి చెత్తను తొలగించిన ప్రదేశాల్లో మొక్కలు నాటారు. హార్టికల్చర్ (ఉద్యానవన) మొక్కలు నాటడంతోపాటు మానవహారం నిర్వహించారు.పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవడం, పరిసరాల పరిశుభ్రతకై స్వచ్ఛతను జీవన విధానంగా ఎంచుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. పారిశుద్ధ్యం ప్రతి ఒకరి బాధ్యత అన్న నినాదంతో పారిశుధ్యం పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం ద్వారా స్వచ్ఛ గ్రామాలుగా రూపొందించాలన్నదే ప్రభుత్వాల ప్రధాన ఉద్దేశం అన్నారు. మన వాడ, మన ఊరు, మన ఆరోగ్యం కోసం శ్రమదానం చేయాలని నిత్యం స్వచ్ఛతను పాటించాలని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ సిబ్బంది, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# జింకలవాడలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### - ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్






**బాలానగర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పూర్తి చేయిస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ తో కలిసి స్థానిక వెల్ఫేర్ జింకలవాడ వాసులతో కలిసి సమస్యలపై పర్యటించారు. అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు కమ్యూనిటీ హాల్ యొక్క కాంపౌండ్ వాల్ శిథిలావస్థకు చేరింది అని, దానిని పునర్మించాలని, కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఉన్న ఏరియాలో సిసి రోడ్లు వేయించాలని, నూతన గేట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా బస్తీకి అనుకొని ఉన్న 150 గజాల స్థలంలో ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బస్తీలో దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందని, నాల పరివాహక ప్రాంతం కాబట్టి నాలా ముంపు నుండి బస్తీ ముంపుకు గురి కాకుండా రిటర్నింగ్ వాల్ నీ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ పనులను కూడా అతి త్వరలో నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

## ఓరుగల్లు పోరు బిడ్డ చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట

**కేశంపేట సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కేశంపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా శుక్రవారం మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఓరుగల్లు పోరు బిడ్డ చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని రజక సంఘం సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పాల్గొని ఆయన చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు ప్రజా ప్రతినిధులు ఆయ శాఖల అధికారులు ఆయా సంఘాల నాయకులు మండలంలోని అన్ని గ్రామాల రజకులు ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు



## పండుగకు ఊరెళ్తున్నారా.. అయితే ఈ జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ తప్పనిసరి జాగ్రత్తలు పాటించాలి

### - బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** రానున్న దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

**పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు.

ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిది. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హెూమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హెూమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి



**కేశంపేట సెప్టెంబర్ 25 ప్రజాజ్యోతి** కేశంపేట స్వచ్ఛతాహి సేవ " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే స్వచ్ఛతపై అవగాహన కలిగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి పంచాయతీ అధికారి కిష్టయ్య ఏపీవో అజీమ్ తోపాటు ప్రజా ప్రతినిధులు యువకులు పాల్గొని కేశంపేట కొత్తపేట గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి కలిసి వినతిపత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ లో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వాళ్ళ వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్రయిబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## మద్యం మత్తులో రెండంతస్తుల బిల్డింగ్ పై నుండి పడి ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

### చికిత్స పొందుతూ మృతి చెందిన నాగరాజు



**బాలానగర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**మద్యం మత్తులో తన వర్క్ షాప్ బిల్డింగ్ ఎక్కుతుండగా బ్యాలెన్స్ అవుట్ కావడంతో కిందపడి తీవ్ర గాయాలైన సంఘటన బాలనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవజీవన్ నగర్ లో నివాసముండే పాతరపల్లి నాగరాజు (44) వృత్తి లేత్ మిషన్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా బుధవారం రాత్రి వైన్ షాప్ వద్ద మద్యం సేవించి మద్యం మత్తులో తన వర్క్ పైకి ఎక్కుతుండగా రెండు అంతస్తుల నుండి కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నాగరాజు కుమారుడు తన తండ్రి దగ్గరికి వెల్లి దగ్గర్లో ఉన్న బిబిఆర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలోనే అతను మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు,వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు.దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతీ ఒక్కరికీ ఆదర్శం :

**- కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 ( ప్రజాజ్యోతి):** భారతీయ జన సంఘ్ అధ్యక్షులు, బీజేపీ వ్యవస్థాపక సభ్యులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ అధ్యక్షతన,సేవా పక్షం డివిజన్ కో కన్వీనర్ ఆళ్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజయ్ సిటీ, శ్రీ సాయి రామ్ కాలనీ, హఫీజ్ పేట్ ప్రభుత్వ ఆస్పత్రి పాఠశాల,ఆల్విన్ కాలనీలోవారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి,తదనంతరం ఏక్ పేడ్ మాకే నామ్ నినాదంతో మొక్కలు నాటడం జరిగింది,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.... పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది,ఉపాధ్యాయుడిగా అవకాశం వచ్చినప్పటికీ,బోధనా వృత్తినీ కాదని ఆర్ఎస్ఎస్ లో పూర్తిస్థాయిగా పనిచేయుటకు తనను తాను అంకితం చేసుకోవడం జరిగింది,ఆర్ఎస్ఎస్ లో విశేష సేవలందించి భారతీయ జనసంఘ్ అధ్యక్షులుగా, బిజెపి పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేశారు,అంత్యోదయ సిద్ధాంతంతో చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు చేరాలని సంకల్పంతో ప్రభుత్వాలు పనిచేయాలని కోరినటువంటి వ్యక్తి,విద్యార్థులు,బడుగు బలహీన వర్గాలు, మహిళలు ఇలా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లక్ష్యంగా,అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయం అని ప్రతిపాదించిన మహర్షి అని అన్నారు ,ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కలివేముల మనోహర్,రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, జిల్లా బీజేపీ గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు, శేర్లింగంపల్లి అసెంబ్లీ బిజెపి ఓబీసీ మోర్చా కన్వీనర్ పృథ్వీకాంత్ గౌడ్ ,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ ,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు ప్రసాద్ పాత్రో ,డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు,బీజేపీ నాయకులు రామారావు, కుమార్,లోకేష్ ఇతరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

**- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**
**- ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**దీన్ దయాళ్ ఉపాధ్యాయ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. గురువారం దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చేవెళ్ల బిజెపి మున్సి ప ల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో దీన్ దయాళ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశంలో ఏకాత్మ మనవాత వాదం ప్రతిపాదించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలు కొనియాడారు.హిందు ధర్మ పరిరక్షణకు స్వశక్తి భారత్ కోసం అలుపెరుగని కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను సాధించడానికి గ్రామాల్లో బీజేపీని బలోపేతం చేద్దామని వివరించారు. దీన్ దయాళ్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా జీఎస్టి కౌన్సిల్ కోఆర్డినేటర్ కుంచం శ్రీనివాస్, డాక్టర్ వైభవ్ రెడ్డి, ధార్మిక శాఖ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, కృష్ణ మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బాలయ్య, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ చంద్రశేఖర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, బీజేవైఎం కృష్ణ మోహన్, బీరప్ప, శ్రీపతి శ్రీనివాస్, యధయ్య, కరుణాకర్ మహేశ్వర్ రెడ్డి, నరేష్, బాలరాజ్, కృష్ణ రెడ్డి మహేందర్, నాగరాజు పాగా వెంకటేష్, మిట్టు, సంజీవని రెడ్డి, రవి జయసింహ రెడ్డి, పవన్, హర్షిత్ రాము విష్ణు శేఖర్ రెడ్డి, నవీన్, మిట్టు రఘునాథ్ రెడ్డి, సాయిచంద్ అఖిల్ అక్షయ్ పాల్గొన్నారు.



# దీన్ దయాళ్ అడుగుజాడలు అనుసరణీయం



## కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్

## మండల కేంద్రంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ దినోత్సవం

**యాచారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి): పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ** దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. పండిట్ దీన్ దయాల్ చేపట్టిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడారు. అట్టడుగు వర్గాల మానవులంతా సుఖశాంతులతో ఉండాలని ఆధ్యాత్మిక దైనందిన చింతనతో మానవ సేవ చేయడమే సరైన జీవన విధానం అని ప్రతిపాదించారని అన్నారు. మహాత్ముడు దీన్ దయాల్ ఆలోచనలు అతను ఆవలంభించిన సిద్ధాంతాల వల్లనే బిజెపి ఈ స్థాయిలో ఉందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దీన్ దయాల్ అవలంబించిన సిద్ధాంతాలను అనుసరిస్తూ ముందుకెళ్తున్నారని అన్నారు. దీన్ దయాల్ అడుగుజాడలను అనుసరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణు మూర్తి, జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వినర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, నాయకులు నారిమల్ల రమేష్, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ను వరించిన జీ తెలుగు అచీవర్స్ అవార్డ్స్-2025

**- భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రధానోత్సవం**



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కుంట్లూరు గ్రామానికి చెందిన పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ను జీ తెలుగు న్యూస్ అచివర్స్ అవార్డ్స్-2025 వరించింది. గ్యారాల శ్రీనివాస్ గౌడ్ నెలకొల్పిన జిఎస్ సేవా సొసైటీ ద్వారా పెళ్లీడుకు వచ్చిన కూతురికి వివాహం చేయలేని దయనీయ స్థితిలో ఉన్న నిరుపేదలందరికీ తన స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నారు. అన్నా అంటూ సాయం కోసం ఆయన ఇంటి గడప తొక్కిన వారందరికీ నేనున్నానంటూ కొండంత భరోసా కల్పిస్తూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు. కనీసం ఒక్క పూటైనా తిండికి నోచుకోని నిరుపేదలకు ఒక్కపూటైనా కడుపునిండా మంచి భోజనం పెట్టి వాళ్ళ ఆకలిని తీర్చాలని లక్ష్యంతో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.సాయం కోరి ఆయన గడప తొక్కిన వారికి లేదు అనకుండా తిరిగి పంపివేసిన సందర్భం ఒకటి కూడా లేదు అనడంలో అతిశయోక్తి లేదు.తండ్రికి తగ్గ తనయుడిగా తండ్రి రాజకీయ వానసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజాసేవలో తరిస్తున్నారు. మున్సిపాలిటీ కౌన్సిలర్ గా తన వార్డు పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వార్డు అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారు. ఆయన కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించిన జీ తెలుగు న్యూస్ సంస్థ వారు హైదరాబాదులోని జలవిహార్ వేదిక కన్వెన్షన్ లో జీ తెలుగు న్యూస్ అచివర్స్ అవార్డ్స్ -2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేసి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజక వర్గం సభ్యులు ఈటెల రాజేందర్ సమక్షంలో గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జీ తెలుగు న్యూస్ అచీవర్స్ అవార్డ్స్ -2025 ఆయన చేతుల మీదుగా అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్యారాల శ్రీనివాస్ గౌడ్ అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.




# శిథిలమైపోతున్న ఆరోగ్య కేంద్రానికి మరమ్మతులు చేపట్టాలి

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం సందర్శన**



**యాచారం, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** కురుమిద్దలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిపిఎం ఆధ్వర్యంలో ఆ నాయకులు సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరుకుందని శిథిలమై పోతున్న ఆరోగ్య కేంద్రానికి మరమ్మతులు చేపట్టాలని ఆ నాయకులన్నారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ విపరీతంగా గడ్డి ఇతర పిచ్చి మొక్కలు పెరగడం వల్ల ఆరోగ్య కేంద్రంలోకి తరచూ పాములు వస్తున్నాయని దీంతో ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. మరోవైపు ఆరోగ్య కేంద్రం గోడలు పెచ్చులు ఊడిపోవడంతో ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది నిత్యం భయపడుతూ పనిచేసే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయమై అనేక పర్యాయాలు అధికారులను విన్నవించామని అయినా ప్రయోజనం లేదని అన్నారు. వైద్య సేవల నిమిత్తం ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారి భద్రత దృష్ట్యా గడ్డి, పిచ్చి మొక్కలను తొలగించి శిథిలమైపోతున్న ఆరోగ్య కేంద్రానికి మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని అన్నారు. ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వారిలో సిపిఎం శాఖ కార్యదర్శి మడ్డి సురేష్ ఇతర నాయకులు ఉన్నారు.

# హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

**-హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి, టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేనీ**




**హైదరాబాద్, సెప్టెంబర్ 25 :(ప్రజా జ్యోతి)** నగరంలోని గన్ ఫౌండ్రిలో గల తెలంగాణ పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్జీఓల సంఘం హైదరాబాద్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, కార్యదర్శి ఎమ్.భాస్కర్, కోశాధికారి ఎస్.డి.ప్రేమ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యుల నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భాగంగా కాత్యాయని దేవి అలంకరణలో అమ్మవారి ఆరాధనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీఓ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎస్.ఎమ్.హుస్సేనీ(ముజీబ్), జిల్లా విద్యాశాఖ అధికారిణి(డిఇఓ) ఆర్.రోహిణి తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి కాత్యాయని దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం బతుకమ్మ సంబరాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగిణులతో కలిసి మారం జగదీశ్వర్, ఎస్.ఎమ్.హుస్సేనీ, ఆర్.రోహిణి, కె.ఆర్.రాజ్ కుమార్ కూడా బతుకమ్మ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రకృతితో పాటు మానవ సంబంధాలను మరింత పెంపొందించి బలోపేతం చేయడంలో బతుకమ్మ పండుగ ఎంతగానో దోహద పడిందని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్.రోహిణి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాన్ని, మహిళల ఔన్నత్యాన్ని చాటే బతుకమ్మ సంబరాలను నేడు హైదరాబాద్ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అందరూ బాగుండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అధికారులు, ఉద్యోగులందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ యూనియన్ కేంద్ర సంఘం కోశాధికారి సత్యనారాయణ గౌడ్, టీఎన్జీఓ యూనియన్ నగర అధ్యక్షుడు కె.శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, డిఇఓ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్, నగర అసోసియేట్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు ఉమారెడ్డి, క్రీడల కార్యదర్శి శంకర్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఖాలెద్, ప్రచార కార్యదర్శి వైదిశ్శాస్త్రి, అరుణజ్యోతి, హైమావతి, ఉమాదేవి, కనీస్ ఫాతిమా, మధునిక, పలువురు ఉద్యోగులు, మహిళామణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో బతుకమ్మ ఆడిపాడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ అధికారులు, ఉద్యోగులు, మహిళామణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ రేబిస్ డే సందర్భంగా వెట్ వ్యూ పెట్ క్లినిక్ ఉచిత వ్యాక్సిన్

**- ప్రపంచ రేబిస్ డే సందర్భంగా యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఏర్పాటు**

**- జయభేరి పార్క్ కొంపల్లి ఉచితంగా వెట్ వ్యూ పేట్ క్లినిక్ కార్యక్రమం**

**- సేవ చేయాలనే దృక్పథంతోనే డాక్టర్లు సుజాత, దినేష్, మోహిత్ క్యాంపు ఏర్పాటు**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**రేబిస్ వ్యాక్సినేషన్ ని ప్రముఖ వ్యక్తి లూయిస్ పాస్టర్ కనుగొన్నారు. అతను సెప్టెంబర్ 28న పరమపదించారు. కావున అదే సెప్టెంబర్ 28 నుండి గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం వరల్డ్ రేబిస్ డే నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వైద్యుడు దినేష్, మోహిత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇండియాలో రేబిస్ కారణంగా 35 % మనుషులు చనిపోతున్నా రు. కావున ప్రతి ఒక్కరు యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ నీ జంతువులకు, కుక్కలకు, పిల్లులకు ఇప్పించవలసిందిగా కోరుతున్నారు. తద్వారా జంతువులు, హ్యూమన్ రేబిస్ వల్ల మరణం లేకుండా ఆరోగ్యంగా ఉండగలమని అన్నారు. రేబిస్ డే సందర్భంగా సెప్టెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు వెట్ వ్యూ పెట్ క్లినిక్ ద్వారా ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ జయభేరి పార్క్ కొంపల్లి లో ఉచితంగా ఇవ్వబడుతుందని ప్రతి ఒక్కరు తమ కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించవలసిందంగా డాక్టర్లు సుజాత, దినేష్, మోహిత్ కోరారు. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మహాదేవ్ సేవ ట్రస్ట్ కూడా ఎప్పుడు అండగా ఉంటుందని వైద్యులు తెలిపారు.

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు లబ్ధి

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి రెండు లక్షల ఎల్.ఓ.సి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి)** వివేకానంద నగర్ లో నివసిస్తున్న నిర్మల అనే మహిళ కీళ్ల నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థిక పరిస్థితులు బాగలేక వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని కలుసుకొని వారి పరిస్థితిని వివరించి తమకు సాయం చేయాలంటూ ఆయనకు విజ్ఞప్తి చేయడం జరిగింది.వారి పరిస్థితి పెద్ద మనసుతో అర్థం చేసుకున్న ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి వెంటనే ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది. ఇందుకుగాను వారికి 2 లక్షల రూపాయల ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా దేవి రెడ్డి సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో భారస నాయకులు శ్రీనివాస్ గౌడ్,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,ప్రతీక్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న డాక్టర్ వైభవ్ రెడ్డి



**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో రచ్చబండ, మున్సిపల్ పరిధి లోని కేసారం వార్డులో కొలువైన దుర్గామాతను చేవెళ్ల బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి గురువారం దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేసారం గ్రామం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, దుర్గమ్మ మాలదారులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

## - అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):**గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చెవిల మండలం దేవరంపల్లి గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్డు ఐదు లక్షల నిధులతో వీధి దీపాలు, ఇంద్రారెడ్డి నగర్ లో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు, కిష్టాపూర్ గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు ఐదు లక్షల నిధులతో వీధిదీపాలు, ఆలూరు గ్రామంలో 50 లక్షలు నిధులతో సీసీ రోడ్లు 10 లక్షల నిధులతో విధి దీపాలు, తలారం గ్రామంలో 20 లక్షలు నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో వీధి దీపాలు, తంగడపల్లి గ్రామంలో ఐదు లక్షల నిధులతో వీధిదీపాలు, మడికట్టు గ్రామంలో 10 లక్షల నిధులతో సిసి రోడ్లు ఐదు లక్షలతో వీధి దీపాలు, కౌకుంట్ల గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, ఐదు లక్షల నిధులతో వీధి దీపాలు, అంతారం గ్రామంలో నలభై లక్షల నిధులతో సిసి రోడ్లు 10 లక్షలతో వీధి దీపాలు నేలట గ్రామంలో 20 లక్షల నిధులతో సిసి రోడ్లు ఐదు లక్షల నిధులతో వీధి దీపాలు కమ్మెట గ్రామంలో 60 లక్షల నిధులతో సీసీ రోడ్లు 5 లక్షల నిధులతో వీధి దీపాలు గొల్లగూడ గ్రామంలో 30 లక్షలు నిధులతో సిసి రోడ్లు 5 లక్షల నిధులతో వీధి దీపాల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి





చేస్తానన్నారు. ప్రజా సమస్యలను పరిష్కారం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు కొరకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఇప్పటివరకు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ వీధి దీపాల అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో సమస్య రహిత గ్రామాలను నిర్మించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, రామ్ రెడ్డి, రామచంద్రయ్య, నరహరి రెడ్డి, నర్సింలు, రాజశేఖర్, అనంత రాములు, కాంగ్రెస్ యువ నాయకుడు వెంకటేష్ బాబు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గణపురం తరుణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, నరేందర్, లీడ్ ఇండియా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, శివరాజ్, మహేందర్, శేఖర్, శ్రీశైలం, గోపాల్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రుల్లో ప్రత్యేకం శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** పౌరాణిక నేపథ్యం, పూజా ఫలం ?శరన్నవరాత్రులలో ఆరవ రోజు శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవిని శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో అత్యంత వైభవంగా కొలుస్తారు. గురువారం అమ్మవారిని సకల సంపదలు సౌభాగ్యాలను ప్రసాదించే తల్లిగా ఆరాధిస్తారు. ఈ అలంకారం అత్యంత విశేషమైనది మరియు భక్తులకు ఐశ్వర్యాన్ని, శ్రేయస్సును కలిగిస్తుంది.?పౌరాణిక నేపథ్యం (త్రిశక్తి స్వరూపం):మహాలక్ష్మి దేవి మహాకాళి, మహా సరస్వతితో కూడిన త్రిశక్తి స్వరూపంలో మధ్య శక్తిగా ప్రసిద్ధి చెందింది. ఈమె అమిత పరాక్రమంతో మహిషుడనే రాక్షసుడిని సంహరించడంలో కీలక పాత్ర పోషించి మహిషాసుర మర్దినిగా పూజలందుకుంది. ఈ రూపం కేవలం ధనానికి మాత్రమే కాక అష్టలక్ష్ములైన ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, వీరలక్ష్మి (ధైర్యం), విజయలక్ష్మి, విద్యాలక్ష్మి అనుగ్రహాన్ని కూడా ఏకకాలంలో అందిస్తుంది.?మహాలక్ష్మీ అలంకారం విశేషాలు అమ్మవారు చతుర్భుజాలతో, పద్మాసనంపై కూర్చుని, రెండు చేతులలో కమలాలను ధరించి, ఒక హస్తంలో అభయ ముద్ర, మరొక హస్తంతో భక్తులపై కనకధారను కురిపిస్తున్నట్లు దర్శనమిస్తారు. ఇరువైపులా గజరాజులు ఆమెను అభిషేకిస్తున్నట్లుగా కనిపిస్తారు. అమ్మవారికి ఈ రోజు గులాబీ (లేదా ముదురు గులాబీ) రంగు వస్త్రాలను అలంకరించడం శుభప్రదం. క్షీరాన్నం (పాయసం), బెల్లంతో చేసిన వంటకాలు, లేదా పూర్ణం బూరెలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.?పూజా విధానం మరియు ఫలితం:మహాలక్ష్మి అవతారంలో శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారం%-%పౌరాణిక నేపథ్యం, పూజా ఫలం?శరన్నవరాత్రులలో ఆరవ రోజు శక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవిని శ్రీ మహాలక్ష్మీ దేవి అవతారంలో అత్యంత వైభవంగా కొలుస్తారు. గురువారం అమ్మవారిని సకల సంపదలు, సౌభాగ్యాలను ప్రసాదించే తల్లిగా ఆరాధిస్తారు. ఈ అలంకారం అత్యంత విశేషమైనది మరియు భక్తులకు ఐశ్వర్యాన్ని, శ్రేయస్సును కలిగిస్తుంది.?పౌరాణిక నేపథ్యం త్రిశక్తి స్వరూపంమహాలక్ష్మి దేవి మహాకాళి, మహా సరస్వతితో కూడిన త్రిశక్తి స్వరూపంలో మధ్య శక్తిగా ప్రసిద్ధి చెందింది. ఈమె అమిత పరాక్రమంతో మహిషుడనే రాక్షసుడిని సంహరించడంలో కీలక పాత్ర పోషించి, మహిషాసుర మర్దినిగా పూజలందుకుంది. ఈ రూపం కేవలం ధనానికి మాత్రమే కాక, అష్టలక్ష్ములైన ఆదిలక్ష్మి, ధనలక్ష్మి, ధాన్యలక్ష్మి, గజలక్ష్మి, సంతానలక్ష్మి, వీరలక్ష్మి (ధైర్యం), విజయలక్ష్మి, విద్యాలక్ష్మి అనుగ్రహాన్ని కూడా ఏకకాలంలో అందిస్తుంది.?మహాలక్ష్మీ అలంకారం విశేషాలు:అమ్మవారు చతుర్భుజాలతో, పద్మాసనంపై కూర్చుని, రెండు చేతులలో కమలాలను ధరించి, ఒక హస్తంలో అభయ ముద్ర, మరొక హస్తంతో భక్తులపై కనకధారను కురిపిస్తున్నట్లు దర్శనమిస్తారు. ఇరువైపులా గజరాజులు ఆమెను అభిషేకిస్తున్నట్లుగా కనిపిస్తారు. అమ్మవారికి ఈ రోజు గులాబీ (లేదా ముదురు గులాబీ) రంగు వస్త్రాలను అలంకరించడం శుభప్రదం. క్షీరాన్నం (పాయసం), బెల్లంతో చేసిన వంటకాలు, లేదా పూర్ణం బూరెలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు.?పూజా విధానం మరియు ఫలితం:మహాలక్ష్మి అవతారంలో అమ్మవారిని ఆరాధించడం వలన భక్తులకు సకల సంపదలు, అష్టైశ్వర్యాలు లభిస్తాయి. ముఖ్యంగా లక్ష్మీ అష్టోత్తర శతనామావళి, శ్రీసూక్తం, కనకధారా స్తోత్రాలను పఠించడం ద్వారా ఆర్థిక సమస్యలు తొలగి, ఋణ బాధలు దూరం అవుతాయి. షోడశోపచార పూజ చేయడం వల్ల గృహంలో సుఖ, శాంతులు, ఐశ్వర్య స్థిరత్వం కలుగుతాయి.?సందేశంఈ రూపంలో అమ్మవారిని పూజించడం అంటే కేవలం ధనాన్ని కోరుకోవడం కాదు. శుచి, శుభ్రత, సదాచారం ఉన్న చోటనే లక్ష్మీదేవి కొలువై ఉంటుందని, కాబట్టి భౌతికంగా, మానసికంగా శుభ లక్షణాలను పెంచుకోవాలని ఈ రోజు స్ఫూర్తినిస్తుంది. అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకుంటే దారిద్ర్యం నశించి, సర్వ మంగళ మాంగల్యాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

## - నిర్వహించిన పిఏసి చైర్మన్ గాంధీ సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై ఉప కమిషనర్ తో చర్చించడం జరిగింది, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని,అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,అవసరమున్న చోట రోడ్ల విస్తరణ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని,విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బ తిన్న రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ,పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని పిఏసి చైర్మన్ గాంధీతెలియచేసారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ మెహ్రా , ఏసీపి వెంకటరమణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ టెక్నికల్ కళాశాలలో ఓరియంటేషన్ డే

**మేడ్చల్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్ల కోయల ఉన్నటువంటి సిఎంఆర్ టెక్నికల్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ డే 20 25 లో భాగంగా ఎన్ఎస్ఎస్ మ్యాగజైను సిఎంఆర్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ చామకూర గోపాల్ రెడ్డి విడుదల చేశారు. ఎన్ఎస్ఎస్ ఉత్తమ సేవలు అందించిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను చామకూర గోపాల్ రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల నా డైరెక్టర్ రాజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ పి ఓ సాహుల్, మేనేజర్ దుర్గాప్రసాద్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# పండిత్ దీన్ దయాల్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలి



## -మండలం రూరల్ బిజెపి అధ్యక్షురాలు అనసూయ శ్యామ్ సుందర్

**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా పరిగి మండలంలోని రూఫ్ ఖాన్ పెట్ గ్రామంలో పరిగి మండలం రూరల్ బిజెపి అధ్యక్షురాలు అనసూయ శ్యామ్ సుందర్ ఆద్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానిక పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షురాలు అనసూయ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ బాల్యం నుంచి సంఘ సేవ కార్యక్రమాలు చేస్తూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సంఘానికి పార్టీకి చాలా పని చేశారని, వారి జీవితంలో చాలా కష్టాలు పడి జన సంఘ్ నుండి పార్టీకి ఎనలేని సేవలు చేశారని తెలిపారు. వారు చేసిన సేవలు యువత ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తి దాయకంగా మెలగాలని అని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రచారకులు గా జనసంఘ్ పార్టీకి అధ్యక్షులుగా, శ్యామ ప్రసాద్ ముఖర్జీ సమయంలో పార్టీ ఉపాధ్యక్షులు గా ఆయన తర్వాత జన సంఘ్ పార్టీ అధ్యక్షులుగా పార్టీని ముందుకు నడుపుతూ యువతకి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మదురై జిల్లా నాగ్లా చంద్రభాన్ గ్రామంలో జన్మించారని, ఆర్ స్థాపన సమయంలో మొదటి స్వయం సేవక్ లలో ఒక్కడు ఇతను దేశంలోనే జనసంఘ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాము, శ్రీశైలం, నవీన్, చంద్రకాంత్, నరహరి, యం.శేఖర్ శ్రీనివాస్, భీమయ్య, శేఖర్, శ్రీనివాస్, రాజేష్, భరత పాల్గొన్నారు.



# కొడుకు పుట్టినరోజు ఆపన్న హస్తం

## - నిరుపేద కళాకారుడికి నిత్యవసర వస్తువులు అందజేత



**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కళాకారునికి నిత్యవసర వస్తువులను అందజేసి కౌకుంట్ల మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఇనాయత్ సేవ గుణాన్ని చాటారు. గురువారం తన కొడుకు 3 వ పుట్టినరోజు సందర్భంగా అంతారం గ్రామానికి చెందిన పేద కళాకారుడు నర్సింలుకు నిత్యవసర సరుకులు రైస్ బియ్యం నూనె సబ్బులు రేషన్ సరుకులు తన కొడుకు చేతుల మీదుగా అందించాడు. తన కొడుకు పుట్టినరోజును హంగు ఆల్బటాలు లేకుండా నిస్సహాయులకు తోచిన సాయం అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చన్ గారి నాగేశ్వర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కొజ్జ రాజు, తలారి మహేందర్, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు నారాయణ మొగులయ్య, పూడూరు కిషోర్ బాబు, రమేష్ చాకలి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నాయకులు



**చేవెళ్ల సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి):** పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా చేవెళ్ల మండలం యెన్కె పల్లి గ్రామంలో బిజెపి నాయకులు మొక్కలు నాటారు. దీన్ దయాళ్ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి బూత్ అధ్యక్షుడు తాటికొండ కరుణాకర్ గౌడ్, జనరల్ సెక్రటరీ బెగరి రాజు, పాల్గుట్ట నీల్ రెడ్డి తాటికొండ ప్రశాంత్ గౌడ్, మున్నూరు నరేష్, మున్నూరు శివకుమార్ తాటికొండ కృష్ణ, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు దేవుడిచ్చిన వరం..!

## - కొత్తూర్, నందిగామ మండలాల్లో కల్యాణలక్ష్మి సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ
## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి):** సీఎం సహాయనిధి నిరుపేదలకు దేవుడిచ్చిన గొప్ప వరం లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందిగామ కొత్తూర్ మండలాల్లో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మితో పాటు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, నవపేట రవీందర్ గౌడ్, జింకల జంగయ్య, శ్రీశైలం, జ్ఞానేశ్వర్, రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాత్ నారి సశక్త్ పరివార్ అభియాన్ మెగా హెల్త్ క్యాంప్







**మోమిన్ పేట్ సెప్టెంబర్25 ((ప్రజా జ్యోతి)** మో మిన్ పేట్ మండలం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ఉచిత క్యాంప్ ఏర్పాటు చేశామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల తెలిపారు ఆమె మాట్లాడుతూ మహిళలకు గర్భిణులకు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించని తెలిపారు మహిళలకు అంటువ్యాధులు కానీ వ్యాధులు రక్త పోటు , మధుమేహం ,ఊబకాయం, క్యాన్సర్ స్క్రీనింగ్ నోటి కుహరం, బ్రెస్ట్ ,గర్భాశయ క్యాన్సర్ పరీక్షలతో పాటు రక్తహీనత మరియు పోషకాహారం మరియు నులిపురుగుల నిర్మూలన , క్షయ పరీక్షలు కఫం సేకరణ సికిల్ సెల్ వ్యాధి తల్లి ఆరోగ్యం గురించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ ఉచిత మెగా క్యాంపులో 325 మంది మహిళలకు ఉచితంగా అన్ని రకముల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల పంపిణీలో రైతులకు కుచ్చు టోపీ పెట్టిన వ్యవసాయ శాఖ అధికారులు




**కోడంగల్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వ అధికారుల తీరు పట్ల ప్రజలు రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవం గ్గాన్ని తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచేటట్లు అభివృద్ధి చేస్తుండడం ఒకపక్క అయితే ప్రజలను రైతులను కుచ్చు టోపీ పెడుతున్న కొందరు ప్రభుత్వ అధికారులు. ఒకపక్క అన్నట్టుగా ఉన్నది . విషయం ఏమిటంటే కోడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల దౌల్తాబాద్ మండలాలకు రైతుల కోసం 100% రాయితీతో ఇవ్వాల్సిన పల్లి విత్తనాలను 506 శాతం సబ్సిడీతో విత్తనాలను రైతులకు విక్రయ పంపిణీ చేయడం ఎంతవరకు సబబు అని రైతులు మండిపడ ుతున్నారు వివరాల్లోకి వెళితే దౌల్తాబాద్ మండలంలోని గోకఫల్సల్వాద్ క్లస్టర్ లోని గ్రామాలకు వి సి సి కింద 100% సబ్సిడీతో 506 క్వింటా సంచులు బి ఎల్ డి కింద దాదాపు 300 కింటా సంచులు ఇవ్వాల్సిన వేరుశెనగ పల్లి విత్తనాలను దౌల్తాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారిని ఏవో లావణ్య 50 శాతం రాయితీతో తో వేరుశనగ పల్లి విత్తనాలను దాదాపు 200 పైన రైతులకు అందించారు. విషయం తెలిసిన కొందరు రైతులు వ్యవసాయ శాఖ అధికారిని ఏవో లావణ్యను నిలదీయగా కొందరు రైతులకు క్వింటాల్ పల్లీలు కొంటే 20 కిలోలు ఉచితంగా ఇస్తాం అన్నారు మరి కొంతమంది రైతులకు 40 కిలోలు ఇస్తామని బేరసారాలు ఆడుతూ వేరుశెనగ విత్తనాలను రైతులకు విక్రయించారు.

మరి కొంతమంది రైతులు అలా ఎలా ఇస్తారని 100% సబ్సిడీతో ఇవ్వాలని కోరటంతో వారిని దౌల్తాబాద్ మండలంలోని వారు అంతా , నిరక్షరాస్యుల శాతం చాలా ఎక్కువని , ఇక్కడి వారికి మెదడు లేదని చెబితే అర్థం చేసుకోరూ , అని దురుసు పదజాలంతో దూషించారని రైతులు తెలపడం గమనార్హం . అలాగే దుద్యాల మండలం విసిసి కింద 100% రాయితీతో దాదాపు 550 కింటా సంచులు బి ఎల్ డి 350 కింట సంచులు వేరుశనగ విత్తనాలను దుద్యాల మండలం ఏవో అయిన నాగరాజు నామమాత్రపు డ్యూటీ చేస్తూ కాలం వెళ్లదీస్తు కాలం గడుపుతున్నాడు అని దుద్యాల రైతులు వాపోయారు. అలాగే పల్లి అమ్మకం కోసం ఒక ప్రైవేట్ ఎరువుల దుకాణం అడ్డగా చేసుకొని నడిపిస్తున్నాడు అని పలువురు రైతులు పేర్కొనడం గమనార్హం . కొడంగల్ నియోజకవర్గంలో పలు సందర్భాల్లో గతంలో కూడా సబ్సిడీ విత్తనాలు వచ్చిన తమకు కావలసిన రాజకీయ నాయకులకు కొంత అందజేసి మిగతాదంతా సొమ్ము చేసుకున్నారని విమర్శలు వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు . కోడంగల్ వ్యవసాయ శాఖ శాఖ పట్ల గతంలో పలు పత్రికల్లో ఫాన్సీగా వసూళ్లు , తదితర అంశాలు శీర్షికలుగ వచ్చినా కానీ వ్యవసాయ శాఖ అధికారుల తీరు మాత్రం మారడం లేదని వ్యవసాయ శాఖ అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నారనే ప్రచారం జరుగుతున్న ఇప్పటివరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం , ఇక్కడి అధికారులపై ఏదైనా ఫిర్యాదు పై అధికారులకు అందితే తూతూ మంత్రంగా చర్యలే తప్ప మిగతా అంతా సేమ్ టు సేమ్ అని ఇక్కడి రైతులు ప్రజలు చర్చించుకుంటున్నారు . కొంతమంది పై స్థాయి అధికారులు ఇలాంటి అక్రమాలకు అండ దండలు అందిస్తున్నారేమోనని ఇక్కడి ప్రజలు సందేహించుచుండడం గమనార్హం , జర్నలిస్టులైన, రైతులైన, ఇతరులు ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే మాకు పలాని అధికారుల అండదండలు ఉన్నాయని ఫలానా నాయకులు మాకు తెలుసని బెదిరించే స్థాయికి స్థాయికి ఎదిగారని ఇక్కడి ప్రజలు రైతులు చర్చించుకుంటున్నారు.ఇలాంటి వారిపై జిల్లా కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలగజేసుకొని వ్యవసాయ శాఖను ప్రక్షాళన చేపట్టి అధికారులపై నిష్పాక్షిక విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఇక్కడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## 59మద్యం దుకాణాలకు రిజర్వేషన్ లు ఖరారు.

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,

**వికారాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)**
జిల్లాలో నూతనమద్యం ఫాలసి 20,25,27, సంవత్సరానికి గాను 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాలను రిజర్వేషన్ క్రింద కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.గురువారము విడియో కాన్ఫరెన్సు హాలు నందు అబ్కారి శాఖ అధ్వర్యంలో చేపట్టిన వికారాబాద్ జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపు లో ఎస్సి క్యాటగిరి కి 9,ఎస్టి క్యాటగిరి కి 2,గౌడ కులాలకు 6, కేటాయించడము జరిగింది. మిగతా 42మద్యం దుకాణాలకు ఓపన్ క్యాటగిరి క్రిందకు వస్తాయన్నారు. సక్తి గల అభ్యర్థులు మూడు లక్షల రూపాయలు నాన్ రిపెండబుల్ అమౌంట్ డిడి చలాన్ ద్వార దరకాస్తు చేయవచ్చు నని తెలిపారు.ఈ నెల 26నుండి అక్టోబర్ 18 వరకు అప్లికేషన్లు స్వీకరించ బడునని తెలిపారు.లాటరి ఎంపిక తేది: 23-10 -2025 జిల్లా కాల్లెక్ట్రేట్ కార్యాలయంలో నిర్వహించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,సూపరింటెంట్ విజయ బాస్కర్,డి టి డి ఓ కమలాకర్ రెడ్డి,బిసి వెల్ఫేర్ మాడవ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## స్వదేశీ జాగరణ్ మంచ్ పరిగి పట్టణ నూతన కమిటీ ఎన్నిక...పరిగి పట్టణ కన్వీనర్ దోమ శ్రీశైలం






**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**స్వదేశీ జాగరణ్ మంచ్ పరిగి పట్టణ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వదేశీ జాగరణ మంచ్ పరిగి పట్టణ కన్వీనర్ గా దోమ శ్రీశైలం, పట్టణ కో కన్వీనర్ గా తోతు మోని శ్రీనివాస్, పట్టణ కో కన్వీనర్ గా గొల్ల రాము, పట్టణ మహిళా కన్వీనర్ గా గున్నారం అనూష, కో కన్వీనర్ గా కావాలి లక్ష్మి, పట్టణ మహిళా ప్రముఖ్ గా మఠం అన్నపూర్ణ, మహిళా సహప్రముఖ్ గా జంగం పుణ్యవతి, ప్రచార ప్రముఖ్ గా పర్శమోని బాబు లు ఎన్నిక అయ్యారు. ఈ పరిగి పట్టణ కమిటీని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విద్యార్థి విభాగం వెన్నచేడ్ శ్రీశైలం ప్రకటించారు. రాబోయే కాలం స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకుపోవడానికి కావలసిన కార్యచరణ ఈ సందర్భంగా చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ పాలమూర్ విభాగ్ కన్వీనర్ వేముల ప్రభాకర్ రెడ్డి, పరిగి అసెంబ్లీ కన్వీనర్ కోస్గి కృష్ణ , టీజేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కేయంఆర్



**పరిగి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :**పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా భీష్మసేన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత పూజ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి కుమారుడు స్థానిక నాయకులతో కలిసి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, పరిగి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కేయంఆర్ కోరుకున్నారు..

## టి,స్టాల్ ను ప్రారంభించిన నియోజకవర్గం మైనార్టీ సేల్ ప్రధాన కార్యదర్శి లాల్ మహమ్మద్,



**ధారూర్ సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గురువారం నాడు ఉస్మాన్ టి,స్టాల్ ను ప్రారంభించిన నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సేల్ ప్రధాన కార్యదర్శి లాల్ మహమ్మద్,తానే స్వయంగా పాలు పొంగించి రుచి కరమైన టి,తయారు చేసి అందరికి టి,రుచి చూపించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో కొండాయపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహిష్కరణ విజయవంతం చేద్దాం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో కొండాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు అంబేద్కర్ యువజనసంఘాలు మరియు ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో చౌడాపూర్ కేంద్రంలో వాలు పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు,తుప్పల అశోక్,తెలంగాణ పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందిపాల్ వెంకట్,ఉద్యోగ సంఘాల తాలూకా అధ్యక్షులు దాసరి కరుణాకం ్,చౌడాపూర్ మండలం అంబేద్కర్ సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్,చౌడాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య, తాలూకా అంబేద్కర్ సంఘాల నాయకులు సురేష్,మండలం అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మఠం రాజశేఖర్,అంబేద్కర్ మండల నాయకులు మాజీ సర్పంచ్ చెన్నయ్య, మంది పాల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగులయ్య,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కావాలి గోపాల్,దండు నరేష్,హనుమంతు,పరిగి రాములు, యువ నాయకులు గోరుపల్లి సత్తయ్య,చౌడాపూర్ గ్రామ కమిటీ అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు భరత్ కుమార్,యువజన సంఘాల నాయకులు ప్రభు,శివకుమార్,బన్నీ, నర్సింలు,కుమార్,రాజు,యాదయ్య,యువ నాయకులు మహేష్,పాల రాజశేఖర్,యాదయ్య, శ్రీనివాస్,నందు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పట్టుకున్న టాస్కోర్స్ పోలీసులు

**-11వందల గ్రాముల గంజాయి స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా**




**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి :-** గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేసి 11 వందల గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీస్ ఆదేశాల మేరకు, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల బృందం తాండూరు పట్టణంలో ఇతర ప్రాంతాల నుండి గంజాయిని రవాణా చేస్తున్నట్లు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గురువారం రోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పట్టుకోవడం జరిగిందని చెప్పారు. ఈ తనికిల్లోభాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కల్ బుర్గి జిల్లా, సేడ పట్టణానికి చెందిన ఖాసిమ్ పటేల్ అలియాస్ ఖాసిమ్ 29 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి పట్టుకుని తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు . ఈ మేరకు తాండూర్ పోలీసు స్టేషన్ లో ఎన్ డి పి ఎస్ చట్టం సెక్షన్ 42(2) ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. అదేవిదంగా గంజాయి పెంపకం, రవాణా చేయడం అమ్మకం లాంటి వాటికీ సంబందించిన సమాచారం తెలిస్తే సమీప పోలీసు స్టేషన్ లో తెలపాలని జిల్లా టాస్కోర్స్ పోలీసులు సూచించారు.

# సేంద్రీయ వ్యవసాయంతో అధిక లాభాలు

**-రైతులకు అవగాహన కల్పించిన అధికారులు**






**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:-** రీతులు సేంద్రియ వ్యవసాయం చేయడంతో అధిక లాభాలు రావడంతో పాటు అధిక దిగుబడి కూడా వస్తుందని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్స్ డాక్టర్ సతీష్, అగ్రానమీ శాస్త్రవేత్త, పీజేటీఏయూ బృందం స్థానిక రైతులకు సూచించారు. తాండూర్ మండలం సిరిగిరి పేట్ గ్రామంలో మూడు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించమని చెప్పారు. జిన్గూర్తి గ్రామ శివారులోని ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు సిరిగిరిపేట్ గ్రామంలో సేంద్రియ వ్యవసాయము సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కంపోస్టింగ్,ఎరువు తయారీతో పంటల సాగుకు ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. యువత స్థిరమైన అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. సేంద్రియ పద్ధతులు అవలంబించిన 10 మంది స్థానిక రైతులను అధికారులు అభినందించారు. సిద్ధప్ప అనే రైతు రసాయన ఎరువుల వాడకంతో హానికరమైన ప్రభావం ఉంటుందని గుర్తు చేశారు. పశువుల పెంపకంతో జీవ వైవిధ్యంపై ప్రభావం, రైతుల పట్ల గౌరవం కూడ ని వివరించారు. విద్యార్థులకు వ్యవసాయం ప్రాముఖ్యతను తెలియజేసి అవగాహన కల్పించారు. తాండూరు రైతులతో తనకు 8 ఏళ్ల అనుభవం ఉందని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగు పద్ధతులు పాటించి రసాయన ఎరువుల వినియోగాన్ని కూడ 50 శాతం మేరకు తగ్గించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో భాగంగా ఉషశ్రీ, దినేశ్,పచ్చిరొట్ట ఎరువులు పంటలకు అత్యధిక సాంద్రతనిస్తాయన్నారు. లితిన్,మేఘనా,మట్టిపరీక్ష అవసరం,దాని యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.అంతే కాకుండా ఆనంద్, ప్రగ్నా, ఇతర ఖర్చుల తగ్గింపు సాంకేతికతలు, బయో ఫర్టిలైజర్ల ఉపయోగాల గురించి తెలిపారు. విద్యార్థులు, గ్రామ రైతులు, ప్రొఫెసర్లు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 19 వార్డులో బిజెపి ఆధ్వర్యంలో అన్నదానం

**-భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సంబురాలు**





**తాండూరు సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి:-** ఈ నెల సెప్టెంబర్ 17న జరిగిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని వచ్చేనెల అక్టోబర్ 02 వరకు జరిగే వివిధ సేవ కార్యక్రమాలలో భాగంగా శ్రీ దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని తాండూర్ పట్టణం సీతారాం పేట్ వార్డ్ నంబర్ 19లో శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లా కార్యదర్శి జుంటుపల్లి వెంకటేష్ అధ్యక్షతన బూత్ నంబర్ 148,149 ఎస్సి, ఎస్ టి లతో కలిసి స్థానిక హరిజనవాడ ప్రజలతో కలిసి ఏర్పాటుచేసిన సహా పంక్తి భోజనంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి,జిల్లా ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తాలు స్థానిక ప్రజలతో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు (సాయిరెడ్డి) నరేందర్ రెడ్డి,సుదర్శన్ గౌడ్,పట్టణ ఎస్సి మోర్చా అధ్యక్షుడు మ్యాతరి లాలయ్య, బూత్ అధ్యక్షుడు విక్రాంత్, బోరే అంబదాస్,ప్రమోద్, మహిళా కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలి,

**- వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,**





**వికారాబాద్ ప్రతినిధి 25(ప్రజా జ్యోతి)** కోట్ పల్లి మండల పరిధిలోని కరీంపూర్ మైటీ ఫంక్షన్ హాల్ లో కోట్ పల్లి మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ...బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక,సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యం గా ఉంచే ఒక ప్రక్రియ. పూలు,ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ,పాటలు పడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనే ది మనమంతా ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి. మహిళ తన జీవితంలో ఆనందం,వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుందనితెలంగాణ ప్రజలకు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అట్లాంటి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం ఎంత వరకు సమంజసం అని తెలంగాణ కు ఇందిరమ్మ కు ఏమిటీ సంభందం ఏమిటని ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు బతుకమ్మ చీరలు అని తీసేసి ఇందిరమ్మ చీరలు అని పెట్టుకున్నారు,రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు బదులు ఇందిరమ్మ పండుగ అంటారేమో అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, పిఎస్ సి మాజీ తాజా చైర్మన్ రామచంద్ర రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్,మైనార్టీ అధ్యక్షులు హాజీ,అరుణ్, సంతు, మైపాల్ రెడ్డి మాజీ సర్పంచ్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు లక్ష్మణ్, బీసీ సెల్ అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మైబు పటేల్,పార్టీ సీనియర్ నాయకులు మల్లేశం, నర్సింలు,హుస్సేన్,ఆనందం, మైనోద్దీన్,మహబూబ్, నరేందర్ రెడ్డి,రామ్ చందర్, సంగమేష్,పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.